

ఎమ్మెల్యే కృష్ణారావుకు చెక్కు అందజేస్తున్న కూకట్‌పల్లి కార్పొరేటర్ సత్యనారాయణ

విగ్రహాల ఏర్పాటుకు దాతల విరాళాలు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): సీతారామచంద్రస్వామి దేవాలయంలో రాతి విగ్రహాల ఏర్పాటుకు పలువురు దాతలు ముందుకు వచ్చి తమ వంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నారు. కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు రూ.2లక్షలు, గోనె శ్రీనివాసరావు రూ. 2,01,006ల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనేయులు, రామాలయ మాజీ చైర్మన్ తులసిరావు పాల్గొన్నారు.

గణేష్‌నగర్‌లో లీకేజీలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : వేసవి తీవ్రత ఎక్కువ కావడం వల్ల ప్రజలకు సరిపోయేంత తాగునీటిని సరఫరా చేసేందుకు వీలుకావడం లేదు. భూగర్భ జలాలు అడుగంటడంతో ఈ సమస్య ఏర్పడుతుందన్న విషయం తెలిసిందే. అయితే జలమండలి అధికారుల నిర్లక్ష్యం కారణంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ గణేష్‌నగర్‌లో తాగునీరంతా రోడ్డు పాలవుతోంది. షా థియేటర్ సమీపంలో వాల్వ్ వద్ద తాగునీటి పైపులైన్ లీకవుతూ గణేష్‌నగర్ ప్రధాన రోడ్డు మీద పారుతోంది. నీటిని విడుదల చేసి ప్రతిసారి ఇదే సమస్య ఉత్పన్నమవుతోందని స్థానికులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



రోడ్డంతా పారుతున్న తాగునీరు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వాకర్స్ సభ్యులు

చలివేంద్రం ప్రారంభం

గచ్చిబౌలి ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అవసరం ఎంతైనా ఉందని పలువురు వాకర్స్ అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా చలివేంద్రాలను ఆశ్రయించి దప్పికను తీర్చుకోవాలని బొటానికల్ గార్డెన్స్ వాకర్స్ అన్నారు. మంగళవారం గార్డెన్స్ ప్రధాన ద్వారం వద్ద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండ తీవ్రత ఎక్కువ అవుతుందని, దీంతో చాలామంది అనేక ఇబ్బందులు పడుతుంటారన్నారు. వారికి చల్లని నీరు ఇవ్వాలనే సంకల్పంతో దాన్ని ఏర్పాటు చేశామన్నారు. బాటసారులు, వాహనదారులు చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఉదయం 10 నుంచే సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గార్డెన్స్ అధికారులు సిబ్బంది, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

- కేపీహెచ్‌బీ హౌసింగ్‌బోర్డు కాలనీలో ఘటన

హైదర్‌నగర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): భర్త, కుటుంబసభ్యుల వేధింపులు భరించలేక ఓ వివాహిత్య ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన కేపీహెచ్‌బీ హౌసింగ్‌బోర్డు కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి కథనం ప్రకారం.. వరంగల్ జిల్లాలోని ఖానాపురం గ్రామానికి చెందిన అన్నం లక్ష్మీ, రవీందర్‌రెడ్డి దంపతుల కూతురు సౌజన్య (29)ను 2020 డిసెంబర్ 11న రజినీకాంత్‌రెడ్డికి ఇచ్చి వివాహం జరిపించారు. వారికి మూడేళ్ల కుమారుడు ఉన్నారు. అయితే పెళ్లయినప్పటి నుంచి సౌజన్యను భర్త రజినీకాంత్‌రెడ్డి, అత్త, బావలు కలిసి మానసికంగా వేధిస్తున్నారు. వారి వేధింపులు భరించలేక మంగళవారం మధ్యాహ్నం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

సన్నబియ్యంతో పేదలకు సంబరం

- రేషన్‌షాపుల వద్ద జనం బారులు
- లబ్ధిదారులకు పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు

బాలానగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): పేదల్లో సన్నబియ్యం సంబరం మొదలైంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని అందజేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి మూడు డివిజన్‌లలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు ప్రారంభించారు. సన్నబియ్యం అందిస్తారని విషయం తెలుసుకున్న జనం పెద్దయెత్తున షాపుల ముందు క్యూ కట్టారు. ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నారు.

227 షాపుల్లో పంపిణీ

బాలానగర్ సర్కిల్ -1(సివిల్ సప్లై) పరిధిలోని కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన వివేకానందానగర్, ఆల్విన్ కాలనీ, హైదర్‌నగర్ డివిజన్ కలుపుకుని మొత్తం 227 రేషన్ షాపులు ఉన్నాయి. ఆ షాపుల్లో 2,04,433 తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారు. మొదటి విడతగా ప్రతీ రేషన్ షాపుకు మొదటి విడతగా 50 క్వింటాళ్ల బియ్యాన్ని అందించారు. ఈ నెల 15 వరకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో బియ్యం అందిస్తామని రేషన్ డీలర్లు తెలిపారు. ఎవరూ ఆందోళన చెందొద్దని, తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందిస్తామని వారు తెలిపారు.



కేపీహెచ్‌బీ మూడోఫేజ్ ఎల్‌ఐజీ బ్లాకులో రేషన్ దుకాణం వద్ద సన్నబియ్యం కోసం క్యూలో జనం

కాంగ్రెస్ నేతలు...

పేదలకు సన్నబియ్యం అందించాలనే ఉద్దేశంతో రేవంత్ సర్కార్ ఉగాది పండుగ రోజున సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. మంగళవారం నుంచి బాలానగర్1 పరిధిలో సన్నబియ్యం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు హడావిడి చేశారు. షాపుల వద్ద జనం కంటే కాంగ్రెస్ నేతలే ఎక్కువగా కనిపించారు. ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కాగా సన్నబియ్యంపై ప్రజలు బిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. బియ్యం పాలిషింగ్ చేసినట్టున్నారని కొందరు ముచ్చటించగా.. కొందరు బాగున్నాయని కితాబిచ్చారు. మరి కొందరు సన్నబియ్యం ఎప్పటికి ఇస్తారా అంటూ గుసగులాడుకున్నారు.

- కేపీహెచ్‌బీ మూడు, నాలుగో ఫేజ్, బాలాజీనగర్ ప్రాంతాల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి, బాలాజీనగర్ బాల్‌మంచ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ జిట్టా సునీల్‌యాదవ్ లు మంగళవారం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరలోనే రేషన్ కార్డులు వస్తాయని, ఆన్‌లైన్‌లో పేర్లు ఉన్న వారు బియ్యం తీసుకోవచ్చని వారు తెలిపారు.
- మూసాపేటలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కూకట్‌పల్లి కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు ప్రారంభించారు. పేదలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు.



హనుమాన్‌నగర్ రేషన్ షాపులో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

లోలోన టెన్షన్!

- జీహెచ్‌ఎంసీలో ముగిసిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024 సర్వే
- తడి, పొడి చెత్త నిర్వహణపై బృందం ఆరా

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ సర్వేక్షణ్ 2024 ర్యాంకింగ్‌ల కోసం కేంద్ర బృందం హైదరాబాద్‌లో పర్యటించింది. వారం రోజులుగా కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో పర్యటించిన కేంద్ర బృందం సభ్యులు పలు కాలనీల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, వ్యక్తిగత గృహాలు, పాఠశాలలు, పార్కులను సందర్శించారు. పారిశుధ్య నిర్వహణ ఎలా ఉంది? తడి, పొడి చెత్తను ఎలా అందిస్తున్నారు? అధికారులు చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తున్నారా? అనే తదితర విషయాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర బృందం పర్యటనతో స్థానిక పారిశుధ్య అధికారుల్లో టెన్షన్ మొదలైంది. పారిశుధ్య నిర్వహణలో మనం ఎక్కడ ఉన్నాం? కేంద్ర బృందం అధికారులు ప్రజలను ఎలాంటి ప్రశ్నలు అడిగారు.. వారు ఏం సమాధానం చెప్పారని అధికారులు ముచ్చటించుకుంటున్నారు. లోన టెన్షన్ పడుతున్నా.. పైకి మాత్రం సర్వే బాగా జరిగిందని చెబుతున్నారు.

ముగిసిన సర్వే

స్వచ్ఛ సర్వేక్షణ్ 2024 ర్యాంకింగ్ కోసం కేంద్ర బృందం అధికారులు జీహెచ్‌ఎంసీలో పర్యటించారు. మార్చి 31న కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్‌పల్లి, వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్‌నగర్ డివిజన్లు, ఏప్రిల్ 1న బాలానగర్, ఓల్డు బోయిన్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ పరిధిలో రెండు బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించాయి. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, అల్లాపూర్, మూసాపేట్ డివిజన్లలో సర్వే పూర్తయింది. జవాన్లు, ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్‌ఏలతో కలిసి రెండు రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అధికారులు ప్రజలను కలిసి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. వ్యక్తిగత గృహాలు, పాఠశాలలు, పార్కులు, జీవీపీ పాయింట్లు సందర్శించారు. డిల్లీ బృందం అడిగే ప్రశ్నలకు జీహెచ్‌ఎంసీ అధికారులు, ఉద్యోగులతో పాటు ప్రజలు కూడా నోరెళ్లబెట్టినట్టు వినికిడి.



కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లో ఎంఐజీ గృహాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై కేంద్ర బృందం సర్వే

మెరుగైన ర్యాంక్ ఆశిస్తున్నాం

కూకట్‌పల్లి సర్కిల్‌లో కేంద్రం బృందాలు రెండు రోజుల పాటు పర్యటించాయి. ర్యాండమ్‌గా వారికి నచ్చిన పార్కులు, స్కూల్స్, నివాసాలను మేము దగ్గర ఉండి చూపించాం. వారు అడిగిన ప్రశ్నలకు తగ్గట్టు ఏర్పాట్లు ఉన్నాయో లేదో చెక్ చేసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే బాగానే జరిగింది. హైదరాబాద్ నగరానికి మంచి ర్యాంకు వస్తుందని ఆశిస్తున్నాం.

- వేజెండ్ల శ్రీనివాసరావు, ఎస్‌డబ్ల్యూఎం డీఈఈ, కూకట్‌పల్లి సర్కిల్

విధులు ముగించుకొని ఇంటికెళ్తుండగా..

- గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన తపన్ కుమార్ బెహ్రా (25) ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి బాలానగర్‌లో ఉంటూ ఓ ప్రైవేట్ కంపెనీలో టెక్నికల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం గుండ్లపోచంపల్లిలోని ఓ కంపెనీలో పని ముగించుకుని తిరిగి ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యంలోని సుచిత్ర మహీంద్రా షోరూం సమీపంలో గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి వేగంగా ఢీకొట్టడంతో అతడు ఎగిరి రహదారి పక్కనున్న బారికేడ్స్‌పై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి బంధువులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో నగర క్రీడాకారుడి సత్తా

మారేడుపల్లి, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): తైవాన్ దేశంలోని జుబేర్ నగరంలో మార్చి 26 నుంచి 30 వరకు జరిగిన ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఓపెన్ చాంపియన్‌షిప్ పోటీల్లో సికింద్రాబాద్ మారేడుపల్లికి చెందిన క్రీడాకారుడు చలంచర్ల జుహిత్ (17) రెండు స్వర్ణాలు, ఒక రజత పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా మారేడుపల్లిలోని తన నివాసంలో జుహిత్ తల్లిదండ్రులు డాక్టర్ సునీల్ కుమార్, సంధ్యారాణి మంగళవారం దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. జూనియర్ మెన్స్ కేటగిరీలో క్యాడెట్ విభాగాల్లో సోలో డాన్స్‌కు రజత పతకం, పెయిర్ స్కేటింగ్, పెయిర్ డ్యాన్స్‌లో స్వర్ణ పతకాలు సాధించాడు. నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న జుహిత్ తన నాలుగవ ఏట నుంచే స్కేటింగ్‌లో శిక్షణ పొందాడు. 2022లో అహ్మదాబాద్‌లో జరిగిన 36వ నేషనల్ గేమ్స్‌లో పెయిర్ డ్యాన్స్‌లో కాంస్య పతకం సాధించాడు. చైనాలో 2023లో జరిగిన ఏషియన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సోలో డాన్స్ కేటగిరీలో స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ దేశ గౌరవ, ప్రతిష్ఠలను పెంచుతున్న తమ కుమారుడు ప్రపంచ కప్‌ను సాధించాలని జుహిత్ తల్లిదండ్రులు ఆకాంక్షించారు. కుమారుడికి శిక్షణ ఇస్తున్న కోచ్‌లు అనూప్‌కుమార్, అమర్‌నాగ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



తల్లిదండ్రులతో కలిసి పతకాలను చూపిస్తున్న జుహిత్



పదవీ విరమణ చేస్తున్న ఉపకమిషనర్ ముకుంద్‌రెడ్డిని సన్మానిస్తున్న అధికారులు

ప్రతీ ఉద్యోగికి రిటైర్మెంట్ తప్పనిసరి

గచ్చిబౌలి, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఉద్యోగికి రిటైర్మెంట్ ఉంటుందని దానిని అందరూ గౌరవించాలని సిబ్బంది అన్నారు. శేరిలింగంపల్లి ఉపకమిషనర్ ముకుంద్‌రెడ్డిని మంగళవారం సత్కరించారు. ఆయన పదవీ విరమణ సందర్భంగా జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముకుంద్‌రెడ్డి 35 సంతవత్సరాలు వివిధ హోదాల్లో పనిచేసి మంచి పేరుతెచ్చుకున్నారని కొనియాడారు. చాలామంచి మనిషి ఎక్కడ పోయినా ముక్కుసూటిగా మాట్లాడి సిబ్బందికి అండగా ఉంటూ ప్రజలకు మంచి సేవలందించి అందరి మన్ననలు పొందారన్నారు. సిబ్బంది కష్టసుఖాల్లో కూడా అండగా నిలబడి వారికి తోడుగా ఉన్నారన్నారు. అన్ని మంచి పనులు చేసే వ్యక్తి అని ఆయన గురించి వివరించారు. ఆయనతో పనిచేసిన రోజులను సర్కిల్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ముకుంద్‌రెడ్డి చిన్నానాటి మిత్రులు, కుటుంబసభ్యులు, సర్కిల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లల్లో 'శేరిలింగంపల్లి' భేష్

గచ్చిబౌలి ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీలో శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ ఆస్తి పన్నులు వసూళ్లల్లో మరోమారు సత్తాచాటుకుంది. ప్రతీ ఆర్థిక సంవత్సరంలో పన్నుల వసూళ్లల్లో ప్రథమ స్థానంలో నిలుస్తుంది. ఈ సంవత్సరం కూడా ఇదే స్థానంలో నిలుస్తుందని జోనల్ అధికారులు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో జోన్ పరిధిలోని నాలుగు సర్కిళ్ల శేరిలింగంపల్లి, చందానగర్, పటాన్‌చెరు , యూసుఫ్‌గూడ సర్కిల్స్ మొత్తం రూ. 401.82 వసూళ్లు చేశారని , ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.447.78 కోట్లు వసూళ్లు చేసినట్లు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తెలిపారు.

మైమరపించిన నాట్య ప్రదర్శన

భెల్‌కాలనీ, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): భెల్ ఎంఐజీకాలనీలోని శ్రీరామాలయంలో వసంత నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. దేవతామూర్తులకు విశేష అభిషేకాలు, అర్చనలు జరుగుతుండగా, మరోవైపు స్వామి వారి కల్యాణ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉగాది పర్వదినం నుంచి శ్రీరామనవమి పర్వదినం వరకు రోజూ వసంత నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. అయితే దేవాలయ ప్రధాన అర్చకులు పెద్దింటి వెంకట భాస్కర సత్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. స్వామివారి మహామంపడంలో సాయికృష్ణ డ్యాన్స్ అకాడమీ నాట్య కళాకారులు ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది.



నాట్యం చేస్తున్న కళాకారులు

జల్సాల కోసం చోరీ బాట!

జల్సాలకు అలవాటు పడిన పలువురు యువకులు దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. ఒంటరి మహిళలను టార్గెట్‌గా చేసుకుని దోపిడీకి తెగబడుతున్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని తమ భవిష్యత్‌కు బంగారు బాట వేసుకోవాలని కొందరు చూస్తుంటే.. మరికొందరు అడ్డదారులు ఎంచుకుని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. చివరికి కటకటాల పాలవుతున్నారు.



- అడ్డదారులు తొక్కుతున్న పలువురు
- ఈజీ మనీ కోసం చైన్‌స్నాచింగ్‌లు, దొంగతనాలు
- తల్లిదండ్రులను అప్రమత్తం చేస్తున్న పోలీసులు

బాలానగర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): చైన్ స్నాచింగ్‌లు ఒకప్పుడు నిర్మానుష్యమైన రోడ్లు, శివారు ప్రాంతాలకే పరిమితం. ఇప్పుడు ఇళ్లల్లో చొరబడి మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారు. ఒంటరిగా ఉండే మహిళలే లక్ష్యంగా దాడులు చేస్తున్నారు. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏడాది కాలంగా నేరాలు రుజువై జైలుకు వెళ్లిన వారిలో 80శాతం మంది 26 ఏళ్లలోపువారే. కొందరు మంచి దారిలో వెళ్తూ అద్భుత ఆవిష్కరణలు చేస్తుంటే మరికొందరు చెడుదారి ఎంచుకుని భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని సామాజిక వేత్తలు ఆందోళన చెందుతున్నారు. ఉన్నత చదువులు చదువుతున్న వారే జల్సాలకు అలవాటుపడి దొంగతనాలు చేస్తున్నారు. ఈజీ మనీ కోసం దొంగతనాలకు అలవాటు పడి భవిష్యత్‌ను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా యువత తల్లిదండ్రులు అప్రమత్తగా ఉండటంతో పాటు వారి ప్రవర్తనపై నిఘా పెట్టాలని నిపుణులు చెబుతున్నారు.

ఇటీవల కేపీహెచ్‌బీ కాలనీలో తెల్లవారుజామున జాగింగ్ కోసమని వచ్చి నీళ్లు కావాలంటూ అమాయకంగా ఓ ఇంట్లోకి చేరిన దొంగ.. ఇంటి యజమానురాలి మెడలోని 2 తులాల మంగళసూత్రాన్ని కాజేయం ఒక నిదర్శనం.

దొంగతనాలకు ఇవీ కారణాలు..

1. ఆర్థిక ఇబ్బందులు నుంచి ఎలాగైనా గట్టెక్కాలి. వీలైనంత దోచుకుని ఎదగాలి అనే ఆలోచన యువతలో రావడం.
2. ఎదుటి వ్యక్తి విలువైన దుస్తులు ధరిస్తే తాము అలాగే వేసుకోవాలని అనుకోవడం.
3. ఇతరుల కంటే గొప్పగా కనిపించడానికి ఎలాంటి పని చేయడానికైన సిద్ధపడడం.
4. తల్లిదండ్రులు పిల్లలను దూరంగా హాస్టళ్లలో ఉంచడం, అక్కడ వారి స్వేచ్ఛ మితిమీరడంతో దురలవాట్లకు ఆకర్షితులు కావడం.

తల్లిదండ్రులకు నిపుణుల సూచనలు

1. పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి. పిల్లలు కాలేజీలకు వెళ్లేటప్పుడు వారి నడవడిక, స్నేహం, సరదాలపై దృష్టి పెట్టాలి.
2. వారి అవసరాలను ముందే గుర్తించి సమకూర్చాలి.
3. పిల్లల ఖర్చుపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి. డబ్బుల విషయంలో వారికి అవగాహన కల్పించాలి.
4. సమాజంలో హోదా, గౌరవం, సంప్రదాయలు, విలువలు, నీతి నిజాయితీ లాంటి అంశాలపై అవగాహన కల్పించాలి.
5. ఏడాదిలో రెండు సార్లయినా వ్యక్తిత్వ వికాస తరగతులకు తీసుకువెళ్లాలి.

తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి



కేపీహెచ్‌బీకాలనీ, కూకట్‌పల్లి, బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యువకులే ఎక్కువగా చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. చెడు వ్యసనాలు, ఈజీ మనీ కోసం అలవాటుపడి స్నాచింగ్‌లను వృత్తిగా చేసుకుంటున్నారు. చట్టాలు మారాయి, శిక్షలు పెరిగాయి. నేరస్తులను పట్టుకునేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వచ్చింది. తల్లిదండ్రులు పిల్లల విషయంలో నిత్యం అప్రమత్తంగా ఉండాలి. మద్యం, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూసుకోవాలి. నేర ప్రవృత్తి పెరిగితే భవిష్యత్ అంధకారంగా మారుతుందని పిల్లలకు వివరించాలి. రోడ్డుపై నడుస్తున్నప్పుడు మహిళలు మెడచుట్టూ చున్నీ లేదా కొంగు కప్పుకుంటే చోరీకి అవకాశం ఉండదు.

-టి. నర్సింహరాజు, సీఐ, బాలానగర్

ఏడాదిగా.. మురుగు పరుగు


రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ మురుగు

- ఆ నీటిలోనే జనసంచారం
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో స్థానికులు
- పాపిరెడ్డి కాలనీలో దుస్థితి

చందానగర్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): సంవత్సరం నుంచి మురుగునీటిలో నుంచి నడుస్తున్నారు. అంతేనా.. దుర్గంధంతో సతమతమవుతున్నారు. దోమల కాటుతో రోగాల బారినపడుతున్నా పట్టించుకువారే కరువయ్యారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ దుస్థితి ఇది. పాపిరెడ్డి కాలనీ బీరప్ప దేవాలయం నుంచి చెరువు వైపు వెళ్లే రహదారి పొడవునా ఉన్న మ్యాన్‌హోల్స్ నుంచి మురుగు పొంగి పారుతున్నది. సంవత్సర కాలంగా ఇదే పరిస్థితి ఉంది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే మురుగు చెరువులోకి చేరుతుంది. ఆ నీరు బయటికి వెళ్లడానికి అవుట్‌లేట్ సరిగా లేదు. దీంతో ఉప్పొంగుతుంది. ఈ కలుషిత నీటిలోనే నుంచే స్థానికులు, వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు.. వచ్చే దుర్వాసనతో ఈగలు, దోమలకు నిలయంగా మారింది. దీంతో వాటి బెడద వల్ల అనారోగ్యాలకు గురవుతున్నామని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఎన్నాళ్లీ బాధలు



రెండు అడుగుల లోతు ఉన్న మురుగులో నుంచే నడుచుకుంటూ ఇళ్లలోకి వెళ్తున్నాం. గతేడాది నుంచి ఇదే తంతు. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. నాయకులు, అధికారులు వచ్చి చూసి వెళ్తారే తప్ప పరిష్కారం శూన్యం. ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలి.

- మహేశ్వరి, పాపిరెడ్డి కాలనీవాసి

దుర్వాసన భరించలేకపోతున్నాం



పాపిరెడ్డి కాలనీలోని ఎగువ ప్రాంతం నుంచి మురుగు దిగువ ప్రాంతానికి వచ్చి చేరుతోంది. దీంతో దోమలకు నిలయంగా మారింది. ఉదయం సాయంత్రం వేళల్లో దోమలు ఇళ్లలోకి వస్తున్నాయి. అనారోగ్యాలకు గురవుతున్నాం. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి.

- అంజమ్మ, పాపిరెడ్డి కాలనీవాసి

పరిష్కరిస్తాం

చెరువులో నీరు అధికంగా నిల్వ ఉంది. మురుగు అవుట్ లేట్ లేకపోవడంతో సమస్య ఉత్పన్నమవుతుంది. చెరువులోని నీరు తగ్గినట్లయితే సమస్య పరిష్కారం అవుతుంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు విన్నవించి పరిష్కారం కోసం కృషి చేస్తాను.

- జలమండలి మేనేజర్


బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

బీజేపీ ధర్నా భగ్నం

- హెచ్‌సీయూ భూములను అక్రమంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని నిరసన
- పార్టీ నేతల అరెస్టు, ముఖ్యనేతలు గృహ నిర్బంధం

గచ్చిబౌలి ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ధర్నా భగ్నమైంది. పార్టీ శ్రేణులను పోలీసులు ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు, ముఖ్యనేతలను గృహ నిర్బంధం చేశారు. హెచ్‌సీయూ భూములను ప్రభుత్వం అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తుందని బీజేపీ ధర్నాకు పిలుపు ఇచ్చింది. దీంతో గోపన్‌పల్లిలో నివాసం ఉంటున్న శేరిలింగంపల్లి పార్టీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డిలను హౌస్ అరెస్టులు చేశారు. జిల్లా, మండల స్థాయి నాయకులు అయిన వసంతకుమార్, బుచ్చిరెడ్డిలతోపాటు ఇతర నాయకులను సైతం అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, గోపనపల్లిలో నివాసం ఉంటున్న రవికుమార్ యాదవ్ ఇంటికి వచ్చి పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రజా పాలన అంటే ప్రభుత్వ భూములను అమ్మడమా? అని విమర్శించారు. హెచ్‌సీయూ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపై ప్రభుత్వం చేస్తున్న అణచివేతను అడ్డుకునేందుకు బీజేపీ శ్రేణులు మద్దతు తెలిపేందుకు వస్తుంటే అడ్డుకొని ముందస్తు అరెస్టు చేయడం సరికాదన్నారు. 50 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం హెచ్‌సీయూకి 4 వేల ఇకరాలు ఇస్తే వాటిని రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంస్థలకు ధారాదత్తం చేస్తూ వస్తున్నాయని విమర్శించారు. హెచ్‌యూసీకి ఇచ్చిన భూములను విద్యాభివృద్ధి కోసం అప్పటి ప్రభుత్వం ఇస్తే, తర్వాత వచ్చిన సర్కార్‌లు ఆ భూములను తెగనమ్మడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం భూముల స్వాధీనాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్ యాదవ్, గంగాధర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, వసంత్ కుమార్‌యాదవ్‌లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి గృహ నిర్బంధం

హైదర్‌నగర్, ఏప్రిల్1(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీలో 400 ఎకరాల భూమి వేలపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని బీజేపీ కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీయూ భూముల వేలం నిరసన ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్లకుండా ఆయన్ను ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. హెచ్‌సీయూ భూములను అమ్మేందుకు దిగజారిన రేవంత్‌రెడ్డి పనితీరును సర్కార్‌ను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

అక్రమ అరెస్టులకు ఖండన

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం వేలం వేయకుండా అడ్డుకుంటున్న బీజేపీ నాయకులు, విద్యార్థులను అక్రమ అరెస్టులు చేయడం దారుణమని బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. వర్సిటీ వద్దకు వెళ్లకుండా ముందస్తుగానే వీరిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వర్సిటీలో వన్య ప్రాణులకు హాని కలిగించే ప్రభుత్వ చర్యలను బీజేపీ అడ్డుకుంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ నిర్ణయాన్ని వెనుక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో నగర క్రీడాకారుడి సత్తా

మారేడుపల్లి, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): తైవాన్ దేశంలోని జుబేర్ నగరంలో మార్చి 26 నుంచి 30 వరకు జరిగిన ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఓపెన్ చాంపియన్‌షిప్ పోటీల్లో సికింద్రాబాద్ మారేడుపల్లికి చెందిన క్రీడాకారుడు చలంచర్ల జుహిత్ (17) రెండు స్వర్ణాలు, ఒక రజత పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా మారేడుపల్లిలోని తన నివాసంలో జుహిత్ తల్లిదండ్రులు డాక్టర్ సునీల్ కుమార్, సంధ్యారాణి మంగళవారం దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. జూనియర్ మెన్స్ కేటగిరీలో క్యాడెట్ విభాగాల్లో సోలో డాన్స్‌కు రజత పతకం, పెయిర్ స్కేటింగ్, పెయిర్ డ్యాన్స్‌లో స్వర్ణ పతకాలు సాధించాడు. నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న జుహిత్ తన నాలుగవ ఏట నుంచే స్కేటింగ్‌లో శిక్షణ పొందాడు. 2022లో అహ్మదాబాద్‌లో జరిగిన 36వ నేషనల్ గేమ్స్‌లో పెయిర్ డ్యాన్స్‌లో కాంస్య పతకం సాధించాడు. చైనాలో 2023లో జరిగిన ఏషియన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సోలో డాన్స్ కేటగిరీలో స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ దేశ గౌరవ, ప్రతిష్టలను పెంచుతున్న తమ కుమారుడు ప్రపంచ కప్‌ను సాధించాలని జుహిత్ తల్లిదండ్రులు ఆకాంక్షించారు. కుమారుడికి శిక్షణ ఇస్తున్న కోచ్‌లు అనూప్‌కుమార్, అమర్‌నాగ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వాకర్స్ సభ్యులు

చలివేంద్రం ప్రారంభం

గచ్చిబౌలి ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అవసరం ఎంతైనా ఉందని పలువురు వాకర్స్ అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా చలివేంద్రాలను ఆశ్రయించి దప్పికను తీర్చుకోవాలని బొటానికల్ గార్డెన్స్ వాకర్స్ అన్నారు. మంగళవారం గార్డెన్స్ ప్రధాన ద్వారం వద్ద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండ తీవ్రత ఎక్కువ అవుతుందని, దీంతో చాలామంది అనేక ఇబ్బందులు పడుతుంటారన్నారు. వారికి చల్లని నీరు ఇవ్వాలనే సంకల్పంతో దాన్ని ఏర్పాటు చేశామన్నారు. బాటసారులు, వాహనదారులు చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఉదయం 10 నుంచే సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గార్డెన్స్ అధికారులు సిబ్బంది, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

- కేపీహెచ్‌బీ హౌసింగ్‌బోర్డు కాలనీలో ఘటన

హైదర్‌నగర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): భర్త, కుటుంబసభ్యుల వేధింపులు భరించలేక ఓ వివాహిత్య ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన కేపీహెచ్‌బీ హౌసింగ్‌బోర్డు కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి కథనం ప్రకారం.. వరంగల్ జిల్లాలోని ఖానాపురం గ్రామానికి చెందిన అన్నం లక్ష్మీ, రవీందర్‌రెడ్డి దంపతుల కూతురు సౌజన్య (29)ను 2020 డిసెంబర్ 11న రజినీకాంత్‌రెడ్డికి ఇచ్చి వివాహం జరిపించారు. వారికి మూడేళ్ల కుమారుడు ఉన్నారు. అయితే పెళ్లయినప్పటి నుంచి సౌజన్యను భర్త రజినీకాంత్‌రెడ్డి, అత్త, బావలు కలిసి మానసికంగా వేధిస్తున్నారు. వారి వేధింపులు భరించలేక మంగళవారం మధ్యాహ్నం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

రేషన్ షాపుల వద్ద కిటకిట

- సన్నబియ్యం కోసం జనం క్యూ



పాపిరెడ్డి కాలనీలో రేషన్ దుకాణం వద్ద సన్న బియ్యం కోసం బారులు తీరిన ప్రజలు

చందానగర్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): రేషన్ షాపుల వద్ద రద్దీ కనిపిస్తోంది. సన్నబియ్యం కోసం కార్డుదారులు క్యూకట్టారు. ప్రభుత్వం.. తెల్లరేషన్ కార్డుదారులకు ఏప్రిల్ నుంచి సన్న బియ్యం ఇస్తామన్న నేపథ్యంలో మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సన్న బియ్యంను ప్రజలకు అయ్యా రేషన్ దుకాణాల వద్ద జనం బారులు తీరారు. అలాగే ఉదయమే పలు దుకాణాల వద్ద ప్రజలు రద్దీ కనిపించింది. గతంలో రేషన్ కార్డుపై గతంతో దొడ్డు బియ్యం సరఫరా చేసేవారు. దీంతో తినడం ఇష్టం లేక ప్రైవేటు వ్యక్తులకు అమ్మేవారు. ఈ విషయాన్ని గమనించిన ప్రభుత్వం రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇస్తామని గతంలో ప్రకటించింది. అన్నట్లుగానే ప్రస్తుతం అందజేస్తున్నది. దీంతో పలువర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు : శంకర్, రాజీవ్‌గృహకల్ప నివాసి

మేం పేదవారం రెక్కాడితేగానీ డొక్క నిండదు. మాది కర్ణాటక రాష్ట్రం జీవనోపాధి కోసం వలసొచ్చి కట్టింగ్ షాప్‌లో పని చేస్తున్నా. మాది మధ్య తరగతి కుటుంబం. పిల్లలకు సన్న బియ్యం అన్న అంటే చాలా ఇష్టం. కాని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. స్థితిగతులు మారినప్పుడు సన్న బియ్యం అన్నం తిందాం అని అనేక సార్లు సర్ది చెప్పాను. ఇప్పుడు ప్రభుత్వం సన్న బియ్యాన్ని తీసుకున్నా. దీంతో మా ఇంట్లో ఉన్నవారు ఆనందంగా ఉన్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

సంతోషంగా ఉంది: నాగమ్మ, పాపిరెడ్డి కాలనీ

ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం అందిస్తామని గతంలో సీఎం ప్రకటించినప్పుడు సంతోషించాం. ఇదీ అమలులోకి వస్తుందా ?లేదా అనే అనుమానాలు ఉండేవి. ఏప్రిల్ నుంచి తెల్లరేషన్ కార్డు ఉన్న అందరి కుటుంబాల్లో సన్న బియ్యం ఉంటుంది.బియ్యం సన్నగా ఉన్నాయి. ఎలాంటి వాసనా లేదు. చాలా సంతోషంగా ఉంది.

సన్నబియ్యం పంపిణీ ప్రారంభం


సన్నబియ్యం తీసుకుంటున్న లబ్ధిదారులు

గచ్చిబౌలి ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : శేరిలింగంపల్లి మండలంలో రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ నుంచి ఈ బియ్యం పంపిణీ చేస్తున్నారని కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నాయకులు ఎన్ని అసత్యపు ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు. నల్లగండ్లలో ఉన్న చౌరధరల దుకాణంలో ఆయన సన్న బియ్యం పంపిణీని ఆయన ప్రారంభించారు.

మియాపూర్, ఏప్రిల్1(ఆంధ్రజ్యోతి): సన్న బియ్యంను పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం న్యూకాలనీ, ప్రశాంత్‌నగర్‌లతో పాటు పలు కాలనీల్లో లబ్ధిదారులకు బియ్యాన్ని పంపిణీ చేశారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడమంటే వారి ఆత్మగౌరవాన్ని పెంచడమేనని అన్నారు. పేదప్రజల పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్సేనని పేర్కొన్నారు. సన్న బియ్యం పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్యగౌడ్, తిమ్మరాజు, శ్రీను వెంకటేష్‌గౌడ్, నరేష్‌నాయక్, జ్యోతి, రాణి, వెంకటేష్ రాజుగౌడ్, విజయ్, శ్రీనివాస్, తిరుపతి, రాజేష్ తదితరులు ఉన్నారు.

మోడల్ మార్కెట్ ప్రారంభించేదెన్నడో?

- నిర్మాణం పూర్తయి ఎనిమిదేళ్లు
- జనసంచారం లేని ప్రాంతం.. అద్దె ధరలు అధికంగా ఉండటమే కారణం
- టీఎన్‌జీఓ కాలనీలో ఇదీ సంగతి


టీఎన్‌జీవో కాలనీలో ప్రారంభానికి నోచుకోని మోడల్ మార్కెట్

రాయదుర్గం, ఏప్రిల్1 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్‌లోని టీఎన్‌జీవో కాలనీలో మోడల్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేసుకొని 8 సంవత్సరాలు గడుస్తున్నాయి. అయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. జనసంచారం ఎక్కువగా లేని ప్రాంతంలో నిర్మించటమేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. అద్దె ధరలు అధికంగా ఉండటం కూడా కారణమని చెబుతున్నారు.

డివిజన్‌కు రెండు మార్కెట్‌లు మంజూరు

గచ్చిబౌలి డివిజన్‌లో రెండు మోడల్ మార్కెట్‌లు ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే అధికారులు మోడల్ మార్కెట్ నిర్మాణానికి స్థలం కేటాయించటంలో రెవెన్యూ అధికారులు ఆసక్తి చూపకపోవటంతో ఖాజాగూడలో నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. మరొకటి జనసంచారం ఎక్కువగా లేని టీఎన్‌జీఓ కాలనీలో అర ఎకరాలో నిర్మించారు. దీంతో మార్కెట్ భవన సముదాయంలో షాప్‌లను తీసుకునేందుకు వ్యాపారులు ముందుకు రావటం లేదు. ఈ విషయమై స్థానిక కార్పొరేటర్ అధికారులను వివరణ కోరగా త్వరలో ప్రారంభిస్తామని చెబుతున్నారు. ఇలా రోజులు గడుస్తున్నాయే తప్ప.. మోడల్ మార్కెట్ మాత్రం ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు జీహెచ్ఎంసీ 100 రోజుల పథకం కింద చేపట్టిన మోడల్ మార్కెట్ భవనాన్ని రూ.50 లక్షలతో రెండస్తులు భవనంలో 14 షాపులు నిర్మించారు. ప్రధానంగా జనసంచారం లేని ప్రాంతంలో భవనం నిర్మాణం, షాపుల అద్దె ధరలు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న దాని కన్నా అధికంగా ఉండటంతో వ్యాపారులు అద్దెకు తీసుకోవడానికి ఆసక్తి చూపించడం లేదు. కొంతమంది షాపులను అద్దెకు తీసుకున్నప్పటికీ ఎవరు కూడా వ్యాపారలావాదేవీలు నిర్వహించలేదు. సుమారు 50 లక్షల ప్రజాధనం వృథా అయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మౌలిక వసతులు కల్పించి, ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ధరలకు వ్యాపారులకు అద్దెకు ఇస్తే మోడల్ మార్కెట్ వినియోగంలోకి వస్తుందని పలువురు కాలనీ వాసులు కోరుతున్నారు. మోడల్ మార్కెట్‌కు తగిన సౌకర్యాలు కల్పించి త్వరగా ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

భవనం పాడైపోతుంది

నిర్మాణం పూర్తయి ఎనిమిది ఏళ్లు గడుస్తున్నా మోడల్ మార్కెట్‌ను అధికారులు ప్రారంభించక పోవడంతో నిరుపయోగంగా మారింది. పనులు పూర్తి చేసినా ఎటువంటి కార్యకలాపాలు జరగకపోవడంతో భవనం పాడై పోతుంది. ఇప్పటికైనా అధికారులు భవనాన్ని ప్రారంభించి వ్యాపారాలు చేసుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుంది.

- జి.జంగయ్య, టీఎన్‌జీఓ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు


పదవీ విరమణ చేస్తున్న ఉపకమిషనర్ ముకుంద్‌రెడ్డిని సన్మానిస్తున్న అధికారులు

ప్రతీ ఉద్యోగికి రిటైర్మెంట్ తప్పనిసరి

గచ్చిబౌలి, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఉద్యోగికి రిటైర్మెంట్ ఉంటుందని దానిని అందరూ గౌరవించాలని సిబ్బంది అన్నారు. శేరిలింగంపల్లి ఉపకమిషనర్ ముకుంద్‌రెడ్డిని మంగళవారం సత్కరించారు. ఆయన పదవీ విరమణ సందర్భంగా జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముకుంద్‌రెడ్డి 35 సంతవత్సరాలు వివిధ హోదాల్లో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. చాలామంచి మనిషి ఎక్కడ పోయినా ముక్కుసూటిగా మాట్లాడి సిబ్బందికి అండగా ఉంటూ ప్రజలకు మంచి సేవలందించి అందరి మన్ననలు పొందారన్నారు. సిబ్బంది కష్టసుఖాల్లో కూడా అండగా నిలబడి వారికి తోడుగా ఉన్నారన్నారు. అన్ని మంచి పనులు చేసే వ్యక్తి అని ఆయన గురించి వివరించారు. ఆయనతో పనిచేసిన రోజులను సర్కిల్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ముకుంద్‌రెడ్డి చిన్నానాటి మిత్రులు, కుటుంబసభ్యులు, సర్కిల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లలో 'శేరిలింగంపల్లి' భేష్

గచ్చిబౌలి ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీలో శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ ఆస్తి పన్నులు వసూళ్లల్లో మరోమారు సత్తాచాటుకుంది. ప్రతీ ఆర్థిక సంవత్సరంలో పన్నుల వసూళ్లల్లో ప్రథమ స్థానంలో నిలుస్తుంది. ఈ సంవత్సరం కూడా ఇదే స్థానంలో నిలుస్తుందని జోనల్ అధికారులు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో జోన్ పరిధిలోని నాలుగు సర్కిళ్ల శేరిలింగంపల్లి, చందానగర్, పటాన్‌చెరు , యూసుఫ్‌గూడ సర్కిల్స్ మొత్తం రూ. 401.82 వసూళ్లు చేశారని , ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.447.78 కోట్లు వసూళ్లు చేసినట్లు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తెలిపారు.

మైమరపించిన నాట్య ప్రదర్శన


నాట్యం చేస్తున్న కళాకారులు

భెల్‌కాలనీ, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): భెల్ ఎంఐజీకాలనీలోని శ్రీరామాలయంలో వసంత నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. దేవతామూర్తులకు విశేష అభిషేకాలు, అర్చనలు జరుగుతుండగా, మరోవైపు స్వామివారి కల్యాణ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉగాది పర్వదినం నుంచి శ్రీరామనవమి పర్వదినం వరకు రోజూ వసంత నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. అయితే దేవాలయ ప్రధాన అర్చకులు పెద్దింటి వెంకట భాస్కర సత్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. స్వామివారి మహామంపడంలో సాయికృష్ణ డ్యాన్స్ అకాడమీ నాట్య కళాకారులు ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది.


ఎమ్మెల్యే కృష్ణారావుకు చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ

విగ్రహాల ఏర్పాటుకు దాతల విరాళాలు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): సీతారామచంద్రస్వామి దేవాలయంలో రాతి విగ్రహాల ఏర్పాటుకు పలువురు దాతలు ముందుకు వచ్చి తమవంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నారు. కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు రూ.2లక్షలు, గోనె శ్రీనివాసరావు రూ. 2,01,006ల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అందజేశారు. అలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనేయులు, రామాలయ మాజీ చైర్మన్ తులసిరావు తదితరులు పాల్గొన్నారు.

విధులు ముగించుకొని ఇంటికెళ్తుండగా..

- గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన తపన్ కుమార్ బెహ్రా (25) ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి బాలానగర్‌లో ఉంటూ ఓ ప్రైవేట్ కంపెనీలో టెక్నికల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం గుండ్లపోచంపల్లిలోని ఓ కంపెనీలో పని ముగించుకుని తిరిగి ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యంలోని సుచిత్ర మహీంద్రా షోరూం సమీపంలో గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి వేగంగా ఢీకొట్టడంతో అతడు ఎగిరి రహదారి పక్కనున్న బారికేడ్స్‌పై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి బంధువులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



చింతల్‌లో సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు బాల్‌రెడ్డి పండరీ, కమల, లక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి



దొమ్మర పోచంపల్లి గ్రామంలో రేషన్ దుకాణం వద్ద బియ్యాన్ని పంపిణీ చేస్తున్న డీలర్



నిజాంపేట్ కార్పొరేషన్‌లో సాయినగర్‌లో బియ్యం పంపిణీ చేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి



బహదూర్‌పల్లిలో బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న గ్రంథాలయ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి

సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

● షాపుల వద్ద బారులు తీరిన జనం

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేశంలోనే మొట్టమొదటిసారిగా రేషన్ షాపుల ద్వార పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి సూచనలతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో పలు డివిజన్లతో పాటు నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీలోని డివిజన్లు, వార్డుల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు రేషన్ షాపుల వద్దకు వెళ్లి ప్రజలతో మాట్లాడి సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు.

ఈ పంపిణీ సందర్భంగా ఉదయం 8 గంటలకే ప్రజలు రేషన్ షాపుల వద్దకు చేరడంతో ఆ ప్రాంత మంతా కోలాహలంగా మారింది. డీలర్ల సూచనల మేరకు ప్రజలు క్యూలో నిలబడి ప్రశాంతంగా తీసుకొని వెళ్లి పోయారు. కాకపోతే బియ్యం తీసుకున్నవారు మాత్రం బియ్యం చూస్తే సన్నగానే ఉన్నాయి. పాత వాటినే పాలిష్ చేసి, సన్నబియ్యంగా మార్చి పంపిణీ చేస్తున్నారని చర్చించుకోవడం కనిపించింది. మొత్తానికి ప్రభుత్వం తీసుకున్న సన్నబియ్యం పంపిణీ ప్రశాంతంగా కొనసాగింది.

పార్కు స్థలాల కబ్జా

● కాపాడాలని కాలనీవాసుల పోరాటం

గాజులరామారం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): రూ.3 వందల కోట్లు విలువ చేసే భూమిని కాలనీ అవసరాల నిమిత్తం లే-అవుట్ చేసే సమయంలో కేటాయించారు. కానీ కొంతమంది ఆక్రమదారులు తప్పుడు పత్రాలను సృషించి ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకుని, అక్రమ నిర్మాణాలకు తెరలేపారు. గాజులరామారం డివిజన్‌లోని మహదేవపురం కాలనీలో 1975లో వేసిన లే-అవుట్ ప్రకారం పార్కు స్థలాలు, కమ్యూనిటీ ప్రదేశాలు కలుపుకొని మొత్తం 18 ఎకరాలు ఉండేది. కానీ అక్కడ ఇప్పుడు రెండు ఎకరాల స్థలం మాత్రమే మిగిలి ఉంది. మిగతా స్థలాలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని



మహదేవపురం లే-అవుట్

జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసినా ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో కాలనీవాసులంతా కలిసి హైడ్రా అధికారికి ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పలు శాఖల అధికారులతో కలిసి మహదేవపురంలో పర్యటించి, ఈ స్థలాలకు అనుమతులు ఎలా ఇచ్చారని అధికారులను ప్రశ్నించగా అధికారులు నీళ్లు నమిలారు. అధికారుల ముందే తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని కూడా పిలిపించి, వారి దగ్గర ఉన్న పత్రాలను పరిశీలించారు. గతంలో లే-అవుట్ ప్రకారం ఉన్న వాటిని వదిలి మిగతా నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లే-అవుట్ చేసిన సమయంలో కాలనీ అవసరాల నిమిత్తం సుమారు 14 పార్కు స్థలాలు ఉండగా, ప్రస్తుతం రెండు మాత్రమే ఉన్నాయి. మిగతావన్నీ అన్యాక్రాంతం మయ్యాయంటే పార్కు స్థలాన్ని కబ్జా చేసిన వారికి అధికారులు ఎంత సహాయం చేశారో అర్థమవుతోంది. 2012లో లే-అవుట్‌ను వివిధ రకాలుగా మారుస్తూ ఎవరికీ తెలియకుండా సుమారు 45 వేల గజాల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని, ఎల్ఆర్ఎస్ అనుమతులు పొంది, పార్కు స్థలాల్లో కట్టడాలు నిర్మించారు. ఈ కబ్జాలపై మహదేవపురం కాలనీవాసులు 2018లో పలు శాఖల అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం గతంలో కూకట్‌పల్లి జోన్ అధికారులు పార్కు స్థలంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన ఏడు ప్లాట్లకు అనుమతులు రద్దు చేశారు. పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలను కూల్చి వేసి ఆ స్థలం ప్రజావసరాల కోసం ఉపయోగపడేలా చూడాలని మహదేవపురం కాలనీవాసులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.



పార్కు స్థలంలో వెలిసిన నిర్మాణాలను కూల్చి వేసిన దృశ్యం (ఫైల్)

ఆ స్థలాలను కాపాడాలి



భవిష్యత్తు తరాల కోసం కాలనీలో 14 పార్కులను ఏర్పాటు చేశారు. అందులో ఓ వ్యక్తి 9 పార్కులను కబ్జా చేసి, నిర్మాణాలు చేశాడు. వీటికి కొంతమంది అధికారులు అనుమతులు ఇచ్చారు. ఉన్నతాధికారులు స్పందించి మహదేవపురంలో కబ్జా అయిన పార్కు స్థలాలను కాపాడి ప్రజావసరాలకు ఉపయోగపడేలా చూడాలి.

- దుగ్యాల ప్రసాద్, మహదేవపురం

భూముల విక్రయాన్ని వ్యతిరేకిస్తూ నిరసన

నిజాంపేట్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ విశ్వవిద్యాలయం భూముల విక్రయాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు బాచుపల్లి, ప్రగతినగర్ ప్రాంతాల్లో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు భగత్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి చెందిన 4 వందల ఎకరాల భూమిని విక్రయించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ భూమి అమ్మకాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ నిరసనలో జిల్లా కమిటీ సభ్యులు నందేశ్వర్, ప్రణయ్, అజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు శివ, సాయి రామ్, సిద్ధార్థ్, చందూ, భరత్ ఉన్నారు.



ప్రగతినగర్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ నిరసన, ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తున్నాం

షాపూర్‌నగర్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తున్నామని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ అన్నారు. అక్రమ అరెస్టులను మంగళవారం చంద్రకాంత్, 129వ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు నరేష్‌లు ఓ ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేట్ సంస్థలకు విక్రయించడం సరికాదన్నారు. అరెస్ట్ చేసిన విద్యార్థి సంఘాల నాయకులను బేషరతుగా విడుదల చేయాలని కోరారు. హెచ్‌సీయూ భూముల అమ్మకాలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నాయకుల ముందస్తు అరెస్ట్



జగద్గిరిగుట్టలో అరెస్ట్ అయిన బీజేపీ రాష్ట్ర నాయకులు జేకే శేఖర్‌యాదవ్

జీడిమెట్ల, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా హౌజ్ అరెస్టులు చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంలో మంగళవారం ఆందోళనకు బయలుదేరుతున్నారన్న సమాచారంతో జీడిమెట్ల, జగద్గిరిగుట్ట పోలీసులు పలువురు నాయకులను అరెస్ట్ చేసి పోలీస్టేషన్‌కు తరలించారు. పోలీసు చర్యలను పలువురు బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు.

ఆ భూములకు బదులు.. ఉన్న భూములను తీసుకోవాలి

నిజాంపేట్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : హెచ్‌సీయూ భూములకు ప్రత్యామ్నయంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో ఉన్న ప్రభుత్వ భూములను తీసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఉమామహేష్ ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. గాజులరామారంలో ఉన్న భూములపై ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు సేకరించాలని అన్నారు. సెంట్రల్ హెచ్‌సీయూకి సంబంధించి నాలుగు వందల ఎకరాల భూములను కాకుండా గాజులరామారంలో ఉన్న వందల ఎకరాలను భూములను తీసుకొని అభివృద్ధి చేయాలని ఉమామహేష్ కోరారు.

రహదారుల వెంట ఏర్పాటు చేసిన చెత్త బుట్టలు చెత్త నిండి పోయాయి. సుచిత్రా నుంచి కుత్బుల్లాపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చెత్తబుట్టల్లోని చెత్త రహదారులు, పాదాచారులు నడిచే కాలిబాటలో నడిచేందుకు కూడా వీలు లేకుం డా చెత్తబ్యాగ్‌లు దర్శనం ఇస్తున్నాయి.

- పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి)



సందెవేళ అయినా.. సన్నబియ్యం కోసం

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా మంగళవారం రాత్రి అయినా కూడా జగద్గిరిగుట్ట ప్రాంతంలోని పలు రేషన్ షాపుల ముందు ప్రజలు రేషన్ తీసుకోవడానికి బారులు తీరారు. సన్నబియ్యం బాగున్నాయనే సమాచారం సాయంత్రానికి ప్రజల్లోకి వెళ్లడంతో రేషన్ బియ్యం తీసుకోవడానికి ప్రజలు రేషన్ షాపులకు ఎగబడుతున్నారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన బియ్యం పథకాన్ని కీర్తిస్తున్నారు.

- జీడిమెట్ల, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి)



ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



షాపూర్‌నగర్‌లో వాహనదారులను తనిఖీ చేస్తున్న సీఐ శ్రీనివాస్, సిబ్బంది

వాహనదారులకు అవగాహన

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రధాన చౌరస్తాల్లో వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్తుండడంతో 'ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి' అనే శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. షాపూర్‌నగర్ ఈఎస్ఐ ఆస్పత్రి వద్ద సిగ్నళ్లను దాటుతున్న వాహనదారులను ఆపి చైతన్యపర్చారు. అనంతరం వాహనాలకు సంబంధించిన పత్రాలు ఉన్నాయా.. లేదా..? అని తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ పిలుపునిచ్చారు.



వైఎంఎస్ ఫంక్షన్ హాల్ నుంచి ఐడీపీఎల్ వెళ్లే రోడ్డుపై పార్కింగ్ చేసిన ట్రావెల్స్ బస్సులు

విస్తరించిన రోడ్డుపై పార్కింగ్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : పెరుగుతున్న జనాభా, వాహనాలను దృష్టిలో పెట్టుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రహదారులను ఇప్పటికే అధికారులు విస్తరణ పనులను పూర్తి చేశారు. అయితే విస్తరించిన రోడ్లలో ప్రైవేట్ వాహనదారులు పార్కింగ్‌లకు ఉపయోగిస్తున్నారు. గాజులరామారం సర్కిల్ పరిధిలోని వైఎంఎస్ ఫంక్షన్‌హాల్ నుంచి ఐడీపీఎల్ చౌరస్తా వరకు ఇరుకైన రోడ్డు ఉండడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడేది. ప్రజల ఇబ్బందులను గుర్తించిన అధికారులు ఆ ప్రాంతంలో సుమారు రూ.5 లక్షలతో రోడ్డును విస్తరించే పనులకు శ్రీకారం చుట్టి సీసీ రోడ్డును వేయించారు. ప్రస్తుతం సీసీ రోడ్డు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల నిర్వాహకులకు పార్కింగ్ అడ్డాగా మారింది. పదుల సంఖ్యలో బస్సులను అక్కడ నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బస్సుల పార్కింగ్‌లను అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

ఈ విషయంపై జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్‌ను వివరణ కోరగా... గాంధీనగర్ ఎర్రగోడల నుంచి పట్వారి ఎన్‌క్లేవ్, ఐడీపీఎల్ చౌరస్తాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. అక్రమ పా ర్కింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

గుర్తు తెలియని వాహనం ఢీ.. యువకుడి మృతి

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశాకు చెందిన తపన్ కుమార్ బెహ్రా (25) ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి బాలానగర్‌లో ఉంటూ ఓ ప్రైవేట్ కంపెనీలో టెక్నికల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం గుండ్లపోచంపల్లిలోని ఓ కంపెనీలో పని ముగించుకుని తిరిగి ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యంలోని సుచిత్ర మహీంద్రా షోరూం సమీపంలో గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి వేగంగా ఢీకొట్టడంతో అతడు ఎగిరి రహదారి పక్కనున్న బారికేడ్స్‌పై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి బంధువులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

జీడిమెట్ల, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): జీడిమెట్లలో పాదచారుల దాహార్తిని తీర్చడానికి హమాలీ కార్మికులు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ డి.శ్రీనివాస్ అన్నారు. పారిశ్రామిక హమాలి యూనియన్, ఏఐటీయూసీ, సీఐటీయూల ఆధ్వర్యంలో హమాలీ అడ్డా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ట్రాఫిక్ సీఐ డి.శ్రీనివాస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.యూసుఫ్, సీఐటీయూ కుత్బుల్లాపూర్ కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. సామాజిక సేవలో హమాలీలు మరింత ముందుకుసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి, దేవదానం, శ్రీనివాస్, అంజయ్య, కే.శ్రీను, నరసింహారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మహేష్, మల్లారెడ్డి, శేఖర్, వీరేష్, పాల్గొన్నారు.



రోడ్డంతా పారుతున్న తాగునీరు

తాగునీటి పైప్‌లైన్ లీకేజీలు అరికట్టాలి

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : వేసవి తీవ్రత ఎక్కువ కావడం వల్ల ప్రజలకు సరిపోయేంత తాగునీటిని సరఫరా చేసేందుకు వీలుకావడం లేదు. భూగర్భ జలాలు అడుగంటడంతో ఈ సమస్య ఏర్పడుతుందన్న విషయం తెలిసిందే. అయితే జలమండలి అధికారుల నిర్లక్ష్యం కారణంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ గణేష్‌నగర్‌లో తాగునీరంతా రోడ్డు పాలవుతోంది. షా థియేటర్ సమీపంలో వాల్వ్ వద్ద తాగునీరు లీకవుతూ గణేష్‌నగర్ ప్రధాన రోడ్డు మీద పారుతోంది. నీటిని విడుదల చేసి ప్రతిసారి ఇదే సమస్య ఉత్పన్నమవుతోందని స్థానికులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

చింతల్‌లో అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. ప్రధానంగా చింతల్‌లోని టీపీఆర్ మోడల్ స్కూల్ నుంచి చింతల్ ప్రధాన రహదారికి వెళ్లే రోడ్డులో నెల రోజులుగా డ్రైనేజీ మురుగు లీకవుతుంది. తిరుమల హాస్టల్ వద్ద మ్యాన్‌హోల్ నుంచి లీకవుతూ సోని కిరాణా దుకాణం వరకు పారుతుండడంతో రాకపోకలకు ఇబ్బందిగా కలుగుతోంది. ఉన్నతాధికారులు స్పందించి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

కబ్జాలను అరికడతారా.. ఒత్తిళ్లతో వదిలేస్తారా?

● కైసర్‌నగర్‌లో కబ్జాలపర్వం

● పట్టించుకోని రెవెన్యూ విభాగం

గాజులరామారం, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : సెలవులు వస్తే చాలు కబ్జాదారులను ఆపేదెవరు లేనట్టుగా ఉంది కబ్జాదారుల వ్యవహారం. ప్రభుత్వ ఆఫీసులకు సెలవులు వచ్చాయంటే చాలు కబ్జాదారులు అదే అదునుగా భావించి ప్రభుత్వ భూముల్లో పాగా వేస్తూ పట్టపగలే ఎక్సకవేటర్‌తో భూమిని చదును చేస్తూ, రాత్రికి రాత్రే బేస్‌మెంట్లను నిర్మిస్తున్నారు. దేవేందర్‌నగర్‌లో కైసర్‌నగర్ ప్రభుత్వ సర్వే నంబరు 342లో ఓ కబ్జాదారుడు ఏకంగా ఆరు బేస్‌మెంట్లను నిర్మించి మట్టితో పూడుస్తున్నాడు. ఇది చూస్తుంటే కైసర్‌నగర్‌లో మూడోవిడత కబ్జాల పర్వం మొదలైనట్లే. గతంలో ఈ కబ్జాదారుడే ప్రభుత్వ పార్కును ఆనుకొని ఉన్న కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని గదులను కూడా నిర్మించాడు.ఎవరైనా అడిగితే తమకు కోర్టు ఆర్డర్ ఉందంటూ అక్రమ నిర్మాణాలకు తెర లేపారు. ఇప్పటికే 60 నుంచి 120 గజాల వరకు ప్లాట్లుగా విభజించి రూ.6 నుంచి 8 లక్షల వరకు పలువురికి విక్రయించినట్లు స్థానికంగా ఆరోపణలున్నాయి. పరిస్థితి ఇలానే ఉంటే మరో సంవత్సరం లోపు ప్రభుత్వ భూమి అనేది కనబడకుండా పోతుందని స్థానికులు తెలుపుతున్నారు.



ఎక్స్‌కవేటర్‌తో చదును చేసి, బేస్‌మెంట్లు నిర్మించిన ప్రభుత్వ భూమి

నిరంతరం నిఘా

కబ్జా చేసిన ప్రభుత్వ భూముల్లోకి ఎవరూ రాకుండా కొంతమంది ఏజెంట్లను నియమించి గస్తీ ఏర్పాటు చేశారు. దీనికి తోడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు.

రెవెన్యూ అధికారులు విఫలం

గాజులరామారం డివిజన్‌లో ఉన్న వందల ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతుంటే కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు కబ్జాదారులు ఇచ్చే తాయిలాలకు ఆశ పడి కబ్జాదారుల కొమ్ము కాస్తున్నారు. దీనిమూలంగా దేవేందర్‌నగర్, రావి నారాయణరెడ్డి నగర్, కైసర్‌నగర్, కట్టమైసమ్మ బస్తీలో కబ్జాదారుల పేర్లు మీదనే కొన్ని బస్తీలు వెలిశాయి. ఫిర్యాదు అందినప్పుడే అధికారులు హడావుడి చేసి కూల్చివేస్తున్నారే తప్ప, ప్రభుత్వ భూమిని కాపాడిన దాఖలాలు కనిపించడం లేదు. కొంతమేర ఫిర్యాదు అందిన వెంటనే అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపి కూల్చి వేతలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు.

గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నాయకుల అనుచరులం అని చెప్పుకుంటూ కబ్జాలకు పాల్పడితే, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా అదే జరుగుతుందని దేవేందర్‌నగర్ ప్రజలు తెలుపుతున్నారు. ఏదేమైనా కైసర్‌నగర్‌లో జరుగుతున్న కబ్జాలను అరికడతారా? లేక రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో కబ్జాదారులకే వదిలేస్తారా? అనేది చర్చాంశనీయంగా మారింది.

కేసులను నమోదు చేస్తాం

ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. సెలవు దినాల్లో నిర్మించిన నిర్మాణలను కూల్చి వేసి ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేశారు వారిపై చట్టపరమైన కేసులను నమోదు చేస్తాం.

- మల్లిఖార్జునరావు, మండల డీటీ, కుత్బుల్లాపూర్

రోడ్లపై చెత్త వేస్తే చర్యలు



ఆదర్శనగర్ రోడ్డులో పేరుకుపోయిన చెత్త

షాపూర్‌నగర్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): గాజులరామారం, సూరారం డివిజన్లలోని పలు కాలనీలు/బస్తీల్లో చెత్త గుట్టలుగా పేరుకుపోయి స్థానికంగా అపరిశుభ్రంగా మారింది. స్వచ్ఛ హైదరాబాద్ సాధనలో ప్రజలు, సిబ్బంది నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. పారిశుధ్య కార్మికులు పట్టించుకోపోవడంతోనే పరిసరాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. స్వచ ఆటోల్లో చెత్త వేస్తే నెలకు రూ.100 ఇవ్వాల్సి వస్తోందన్న ఆలోచనతో ఇలా రోడ్లు, ఖాళీ ప్రదేశాల్లో చెత్తను పడవేస్తున్నారు. ప్రజల్లో అవగాహన పెరిగాలి. లేదా రోడ్లపై చెత్తవేసే వారిపై జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



బస్సుడిపో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త